# సందేహాలు ? సమాధానాలు

**కె. సి. శేఖర్, బెంగుళూరు**

నేపథ్యగాయకురాలు బాలసరస్వతి, నటి బాలసరస్వతి, ఇద్దరూ ఒకరేనా ?

నేపథ్యగాయకురాలు ఆర్. బాలసరస్వతీ ఒకప్పుడు నటించింది. ఇప్పుడు నటిస్తున్న సురభి బాలసరస్వతి గాయకురాలు కాదు.

ఘంటసాల వెంకటేశ్వరరావు, పి. నాగేశ్వరరావుగార్ల అడ్రసు తెలపండి.

ఘంటసాల వెంకటేశ్వరరావు, మ్యూజిక్ డైరెక్టర్, 35, ఉస్మాన్‌రోడ్, త్యాగరాయనగర్, మద్రాసు—17.

పి. నాగేశ్వరరావు, ప్లేబాక్ ఆర్టిస్ట్, మూసానేట్ స్ట్రీట్, త్యాగరాయనగర్, మద్రాసు—17.

ప్రకాష్‌వారి "కన్నతల్లి"లో నటించుచున్నది ఏ. నాగేశ్వరరావా ? లేక మరెవరైన క్రొత్తవారా ?

ఏ. నాగేశ్వరరావే.

శ్రీమతి అంజలీదేవి ఎడ్రస్ తెలియజేయండి.

అంజలీదేవి, సినీఆర్టిస్ట్, సెనెటాఫ్‌రోడ్, తేనాంపేట, మద్రాసు.

**బి. అప్పారావు, విశాఖపట్నం**

విజయవారు సంక్రాంతి వేడుకలు వెయ్యి అడుగులకు పైగా తీసినట్టు కొన్ని పత్రికలు ప్రచురించినవి. అవి ఎప్పుడు విడుదలచేసేది తెలియజేయండి.

దానిమీగ డబ్బుచేసుకోవాలని విజయవారికిలేదు. అందుచేత వాటిని విడుదలచేయరు.

**కె. వీరరాఘవులు, తెనాలి**

శ్రీ కె. ఎస్. ప్రకాశరావు డైరెక్టుచేయు "మేలుకొలుపు"లో ఎవరెవరు నటిస్తున్నారు ? కథ, మాటలు, పాటలు ఎవరు రచించిరి ? సంగీత డైరెక్టరు ఎవరు ?

ప్రస్తుతానికి జి. వరలక్ష్మి, శ్రీరాం, లంకసత్యం నటించటం ఖాయం. కథ, మాటలు, పాటలు తాపీ ధర్మారావు నాయుడుగారు రాస్తున్నారు. సంగీతం పెండ్యాల నాగేశ్వరరావు.

**కె. శ్రీనివాసరావు, నెల్లూరు**

హిందీ, ఇంగ్లీషు చిత్రనిర్మాతల మాదిరి తెలుగు అరవ చిత్రనిర్మాతలు తమ చిత్రాల ట్రెయిలర్స్ చూపరేమండీ ?

ఇంగ్లీషు చిత్రాలమాట ఏమోగాని ట్రెయిలర్స్ హిందీ చిత్రాలకు ఉపకారంకంటె అపకారమే ఎక్కువచేస్తున్నాయి.

వాహినీవారి "స్వర్గసీమ"కు మాటలు వ్రాసిందెవరు ? వారిప్పుడేంచేస్తున్నారు ?

"స్వర్గసీమ"కు సంభాషణలు వ్రాసిన సముద్రాల రాఘవాచార్లుగారు ఇప్పుడు వినోదా సంస్థలో భాగస్వామిగా ఉన్నారు.

వాహినీసంస్థ కింతటి పేరుప్రఖ్యాతులు రావడానికి కారకులెవరు ?

వాహినీ చిత్రనిర్మాతలైన బి. ఎన్. రెడ్డి,, కె. వి. రెడ్డిగార్లే.

**వి. ఆర్. మాధవపెద్ది, వినయాశ్రమం**

కావ్యత్వ గౌరవమున్న "మల్లీశ్వరి"లో కావ్యత్వ దోషములుండరాదుకదా ? కవిగారు మల్లీశ్వరిచేత "కన్నుల నీరిడి కలయజూచితిని" అని పాడించారు. కలయజూచిన తరువాతగదా, కన్నులయందు నీరు రావటము ?

ఆనందాశ్రువులుంటాయని మీకెవరుచెప్పలేదా ? "నీవు వచ్చేవని, నీ పిలుపేవిని కన్నులనీరిడి కలయజూచితిని" అంటుంది మల్లి. కలయజూచినతరువాత దుఃఖాశ్రువులుండవచ్చు.

**పర్సనవనీతకృష్ణ, పెద్దపల్లి**

మొదట నాగేశ్వరరావుతో నటించుటకు భయపడిన సావిత్రి, ఇప్పుడు నాగేశ్వరరావు, రామశర్మలతో యెట్లా నటించగలుగుతోందండీ ?

అభ్యాసం కూసువిద్య.

"సినిమా"లో గూడ తారలతో, డైరెక్టర్లతో జవాబులిప్పిస్తే బాగుంటుందంటాను.

వారినుంచి తెలుసుకోదలిచినవిషయాలు వారినే అడిగి తెలుసుకోండి. మాకు వారిసహాయం కావలిసినప్పుడు మేమాపనే చేస్తున్నాం.

దేవకీబోస్ తీసిన "రత్నదీప్"కు సాటిరాగల మన తెలుగుచిత్రాలేమైనా ఉన్నాయా?

ఆ దేవకీబోసే "మల్లీశ్వరి"చూసి గొప్పచిత్రమన్నాడు.

నేటి చలనచిత్రరంగం గురించి మీయొక్క నిశ్చితాభిప్రాయమేమిటి?

ఇందులో చలనం తక్కువా, సంచలనం ఎక్కువా ఉన్నదని.

**కే. ఆర్. ఆచారి, కర్నియా (మధ్యప్రదేశం)**

శ్రీమతి భానుమతి, అంజలీదేవి, ఎస్. వరలక్ష్మి—వీరి తొలిసినిమా అనుభవముగాని జీవితచరిత్రగాని కినిమావారు తెలియపరుస్తారా?

ఈ సంచికలో భానుమతి జీవితకథ వేస్తున్నాం. మిగిలినవారి వంతుకూడా వస్తుంది.

**వి. పెంచలయ్య, భీమవరం**


సావిత్రి, గిరిజ, జానకి వీరుముగ్గురిలో ఎవరు బాగా పాడగలరు?—


మనంచెప్పలేం. ముగ్గురికీ సినిమాలలో ప్లేబాక్ పాటలుంటున్నాయి.

ఎవరు బాగా నటించగలరు?

ప్రస్తుతానికి సావిత్రికి మంచి పాత్రలు దొరుకుతున్నాయి. మిగిలిన ఇద్దరికీ దొరకటంలేదు.

శ్రీ రాజరాజేశ్వరివారి "పేదరైతు"లో అంజలీదేవి, శ్రీరామమూర్తి, దొరస్వామి, తదితరులు





జంపనా & నంది ప్రొడక్షన్స్‌వారి "మేనరికం"లో జి. వరలక్ష్మి

"ప్రతిజ్ఞ"లో నటించే కాంతారావు ఇదివరలో ఏ ఫిలిములలో నటించాడు ?

"నిర్దోషి"లో చిన్నపాత్ర ధరించాడు.

వెలుగూరు క్రిష్టయ్యా, నాయుడుపేట

యూజీన్ లాస్టీని "ఫాదర్ ఆఫ్ ది సౌండ్ ఫిల్మ్" అని ప్రకటించబడియున్నది. మన హెచ్. ఎం. రెడ్డిగారు "చలనచిత్ర పితామహులు" అని పిలవబడుచున్నారు. పితామహులు ఇరువురా ?

చలనచిత్రాలకు ప్రతిదేశంలోనూ ఒక్కొక్క పితామహుడున్నాడు. మన చలనచిత్రాలకి హెచ్. ఎం. రెడ్డిగారు పితామహులు.

ఆర్. వై. వి. కృష్ణ, బందరు

"చక్రపాణి" అన్నది అసలుపేరుకాదని, అసలుపేరు ఆలూరి వెంకటసుబ్బారావు అనీ విన్నాను. నిజమేనా ?


నిజమే.

ఈ చక్రపాణి అనుపేరు ఎట్లువచ్చినదో తెలియజేస్తారా?

అది రచయితగా ఆయన పెట్టుకున్నపేరు. అదే సినిమాలలోకూడా సార్థకనామమైంది.

డబ్బుగడించిన విజయవారి "పెళ్ళిచేసిచూడు"కంటె, వారిదే పేరుగడించిన "షావుకారు" నన్ను ఎక్కువగా ఆకర్షించినది. కారణం ?

మీకు హాస్యం అంతగా రుచించదేమో !



వినోదావారి "దేవదాసు"లో పార్వతిగా సావిత్రి

ఎన్. జమలయ్య, మైలవరం

యువరాజు పాత్రకు నాగేశ్వరరావు, రామారావులలోనూ విలన్‌పాత్రకు ముక్కామల, రంగారావులలోనూ ; హాస్య పాత్రకు రేలంగి, నల్లరామమూర్తిలలోనూ ఎవరు బాగా రాణిస్తారండీ ?

వారివారి పర్సనాలిటీబట్టీ శక్తిసామర్థ్యాలనుబట్టీ పాత్రలిస్తే వీరంతా రాణించగలవారే. స్టేజిమీద నాగేశ్వరరావు స్త్రీపాత్రలలోనూ, ముక్కామల హాస్యపాత్రలలోనూ రాణించారన్నది మరవవద్దు.

"పెళ్ళిచేసిచూడు" లో వియ్యన్నగారింటివద్ద పరుండినపుడు రాజు కనిన స్వప్నములో ఉద్దేశము ఏమైవుండును?

సావిత్రిని పెళ్ళాడటం రాజుకు ఇష్టంలేదు. బలవంతంగా పెళ్ళిజరుగుతుందనే భయంతో పడుకున్నాడు. అంతకు ముందు సిసింద్రీ, "హాయిసఖా అని ఊర్వసివస్తే ఏం చేస్తావుర, అన్నయ్యా?" అని పాడాడు. కలతనిద్రలో "హాయిసఖా" అని ఊర్వశి ప్రత్యక్షమయింది. పాటలనాటకాలాడించేవాడు కనక రాజు అటువంటి కలే కన్నాడు. వాస్తవజీవితంలో తాను పారిపోలేకపోయినప్పటికీ కలలో తన మనోరథం సఫలంచేసుకుని పారిపోయినాడు. రాజుకలవెనక ఉన్న మనస్తత్వం ఇదే.

సినిమాలు చూచుటవలన వినోదమేగాక విజ్ఞానాభివృద్ధి కూడ కల్గునని నేనూ, వినోదమేగాని చాలమంది యువతీ





యువకులు నాశనమవుతున్నారని నామిత్రుడూ వాదులాడు కుంటున్నాము. మీరు ఎవరితో ఏకీభవిస్తారు ?

ఇద్దరితోనూ ఏకీభవిస్తాము. వినోదవిజ్ఞానాలిచ్చేశక్తి సినిమాల కున్నది. కాని సినిమాచిత్రాలు ఆ శక్తిని సరిగా ఉపయోగించటంలేదు. ఆహారం శరీరానికి బలమిస్తుంది. కాని జిహ్వాచాపల్యంతో మాత్రమే తింటే రోగం వస్తుంది.

**వి. వెంకటరావు, పర్లాకిమిడి**

సినిమాలలో నటించాలని కుతూహలపడుతూ సినిమా పత్రికల్లో తమ ఫోటోలను వేసుకున్నవారి కెవరికయిన ఇంతవరకు చాన్సు దొరికిందా ?

సినిమాచాన్సులు అట్లా ఎన్నటికీ దొరకవు.

విజయప్రొడక్షన్స్, విజయ డిస్ట్రిబ్యూటర్స్ సంస్థలు ఒక్కరివేనా, వేరువేరా ?

రెండూ వేరువేరు సంస్థలే.

**ఎ. ఆర్. సత్యనారాయణరావు, తెనాలి**

కృష్ణకుమారి ప్రస్తుతం నటించుచున్న చిత్రములు తెలుపగోర్తాను.

జూపిటర్‌వారి "అళగి", "మనిదన్" (తమిళం), జే ఆశా వారి "ఆశ", సౌందర్యావారి "ప్రేమజాలం" చిత్రాలు.

"కినిమా"ను పక్షపత్రికగా ఇప్పట్లో వెలువరిస్తారా ?

లేదు.

**పుణ్యమూర్తుల కొండలరావు, పెనికేరు**

ప్రస్తుతము నారాయణరావుగారు ఏఏ ఫిల్ములలో నటిస్తున్నారు ?

జంపన & నంది ప్రొడక్షన్సువారి "మేనరికం", "ఆశ" చిత్రాలు.

సినిమా కథకు స్క్రిప్టు ప్రధానమా, లేక ఎడిటింగు ప్రధానమా ?

స్క్రిప్టే ప్రధానం. సినిమాకథను ఎడిట్‌చెయ్యరు. ఎడిట్ చేసేది సినిమాచిత్రాన్ని.

← "లేడీడాక్టర్"లో జగదీశ్వరి

"పల్లెటూరు"లో మానవసేవచేసిన నాయకులఫోటోలు చూపిస్తారు. అందులో "లెనిన్" ఫొటో చూపించడంలో ఉద్దేశమేమిటి?

లెనిన్ మానవసేవ చేశాడని.

బి. విఠలావు, తెనాలి

రోహిణీవారు తీయు "లెగసీ", "ప్రతిజ్ఞ" చిత్రములకు మ్యూజిక్ డైరెక్టరెవరండీ?

అశ్వత్థామ.

యం. వి. రావు, హన్మకొండ

వృద్ధురాలైన సినిమానటి, సినిమాఫీల్డువిడిచిన తర్వాత, తన భావిజీవితమును గురించి ఏమి ఆలోచిస్తుంది?


తన భావిజీవితం గురించికంటె తాను పెంచుకున్న కుమార్తె యొక్క వర్తమాన జీవితంగురించి ఎక్కువ ఆలోచిస్తుందేమో.

జి. సుబ్రహ్మణ్యం, వాల్తేరు

నారాయణన్ కంపెనీవారి "మనంపోల మాంగళ్యం" తెలుగు పేరేమి? నటీనటుల పేర్లను తెలిపెదరా?

"మనంపోల మాంగళ్యం" ఇంకా తెలుగులో తీయటం లేదట. అందులో సారంగపాణి, సావిత్రి, సురభి బాల సరస్వతి, గణేశన్ మొదలైనవారు నటిస్తున్నారు.

రాజాప్రొడక్షన్‌వారి "పుట్టిల్లు"లో రాజారావు, రమణారెడ్డి





"దేవదాసు"లో తండ్రికొడుకులు—ఎస్. వి. రంగారావు, నాగేశ్వరరావు

హెచ్. పి. నరసింహమూర్తిరావు, మధుగిరి

ప్లేబాక్ ఘంటసాలవారికీ, డైరెక్టర్ ఘంటసాల బలరామయ్యగారికి సంబంధమేదైనా వుండునా?

లేదు.

ఎం. రంగనాథరావు, బందరు

సినిమా హాల్సులో ప్రదర్శింపబడు సినిమా చిత్రములను మామూలు కామెరాతో తీయ వీలగునా?

చవుక కామెరాలతో సాధ్యంకాదు. పెద్ద లెన్సుగల ఖరీదైన కామెరాతో తీయవచ్చు. సినిమాతెరమీద ఏ బొమ్మఅయినా సెకండులో 50 వ వంతుకాలం మాత్రమే ఉంటుందనీ, మళ్లీ అంతసేపు తెరమీద ఏ బొమ్మా వుండదనీమాత్రం జ్ఞాపకం ఉంచుకుని షటర్ సెట్ చేసుకోవాలి.

జన్నెల సత్యారావు, పెనుకొండ

నవంబరు "కినిమా"లో "ఒక రాత్రి"లో స్టిల్ వేసి, "పుష్ టు"లో నాగేశ్వరరావు అని రాశారేం?

మా పొరపాటు.


దూడం బాలకృష్ణ, షోలాపురం

ప్రఖ్యాతనటి కాంచనమాల ఇప్పుడు ఎక్కడఉంది? ఏం చేస్తూంది?

తెనాలిలోవుంది. ఏమీచెయ్యటంలేదు.

వుండకల్ పరిమలదేవి, హొస్పేట

వినోదావారి "దేవదాసు"లో శ్రీమతి సూర్యప్రభ గారు చంద్రముఖిపాత్ర నిర్వహిస్తున్నారని విన్నాను. ఇది నిజమా?



"దేవదాసు"లో ప్రేయసీ ప్రియులు—సావిత్రి, నాగేశ్వరరావు

కాదు. ఆపాత్రను లలిత నిర్వహిస్తోంది.

శ్రీ చక్రపాణిగారు శరత్‌బాబుగారి అన్ని నవలలు అనువదించారా ? లేక కొన్నిమాత్రమేనా ?

కొన్నిమాత్రమే.

అరుణావారి రెండవచిత్రం "గుమస్తా" అంటున్నారు. వారి మొదటి తెలుగుచిత్రమేటి ?

అరుణావారి తొలిచిత్రం "రాజాంబాళ్". దీన్ని తెలుగులో తీయలేదు.

## రఘురామ్‌పాత్రో, నౌపడా

ఆర్యా, చిత్తూరు నాగయ్యగారు తియ్యక తియ్యక నాయిల్లు తీయడానికి కారణం ? నేనేం తప్పుచేశానని ?

అయ్యా, తమరు చాలా పొరపడ్డారు. నాగయ్యగారు తీస్తున్నది మీ యిల్లుకాదు—నాయిల్లు.

## అప్పల్ల వెంకటేశ్వరశర్మ, యలమంచలి

"పెళ్ళిచేసిచూడు"లో డ్రీమ్‌సీక్వెన్స్ ఎట్లా తీసేరో తెలియజేస్తారా ?

మామూలుగానేతీశారు. అందులో స్పెషల్‌ఎఫెక్ట్సుఏమీ లేవు.

సినిమాలలో నటించాలనే కుతూహలంగల యువకులకు "కినిమా" ఎంతవరకు సహాయంచెయ్యగలదు ?

ఉత్సాహం. వెనకసత్తా ఉన్నవారికి ఉత్సాహమూ, అదిలేని వారికి నిరుత్సాహమూ ఇవ్వగలదు.

## కర్లపూడి ఆనందం, సూళ్ళూరుపేట

తెలుగు తమిళ చిత్రాలవారు హిందీ చిత్రాలనుంచి మ్యూజిక్ కాపీకొడతారెందుకండి ?

తెలుగులూ, తమిళులూ హిందీ మ్యూజిక్‌చూసి మూర్ఛపోతూండటంవల్ల అయివుంటుంది.

**కె. వి. కె., విశాఖపట్నం**

"పాతాళభైరవి"లో మాయామహల్ దూరంనుండి చూపించేరు. ఆ దృశ్యం పెయింటింగా? లేక చిన్నసెట్టా?

చిన్న సెట్టు (మినియేచర్)

తరచు వాహినీ, విజయ చిత్రాలలో ఏదో కొత్తవాద్యం వినబడుతూవుంటుంది. దానిపేరేమిటి?

హామండ్ ఆర్గన్, ఇటువంటివి మనదేశంలో రెండేవున్నాయి. అందుచేత తరచు చిత్రాలలో వినబడదు.

**అక్కిరాజు వెంకటజనార్దనరావు, హైదరాబాద్**

"మంత్రివర్గంలో కేవలం వినోదాన్ని సంతోషాన్ని కల్గించడానికి ఒక మంత్రి వుండాలి. దానికి గోప్‌ను నిర్ణయించాలి. అతను అంగీకరించనిపక్షంలో ఆ పనికి నేను సిద్ధంగాఉన్నాను," అని ఇటీవల ఓంప్రకాష్‌చేసిన సూచనతో మీరు ఏకీభవిస్తారా?


రాజాజీ మంత్రివర్గంలోకి సినిమానటుడు వచ్చినట్టయితే ఏం జరుగుతుందో ఓంప్రకాష్ ఎరగడు, పాపం. ఇటువంటి ఏర్పాటు మరే ప్రదేశ్‌లోనన్నా జరగనివ్వండి.


**మహేంద్రకర్ నారాయణరావు, ఆదోని**

శాంసన్‌కున్నూ, సూపర్‌మాన్‌కున్నూ కుస్తీపోటీ పెడితే ఎవరు విజయవంతులుకాగలుగుతారు?

కుస్తీపోటీ పెట్టించినవారు.

"చంద్రహారం" సెట్టుమీద రామారావు, పింగళి, కామేశ్వరరావుగార్లు, బార్ట్లీ, చక్రపాణి, ఇతరపరివారం. ఎదురుగా కనిపించేది ఆర్క్‌లైట్ మద్రాసు సూడియోలలో మొదటిది





"దేవదాసు"లో ప్రేయసీ ప్రియులు—సావిత్రి, నాగేశ్వరరావు

కాదు. ఆపాత్రను లలిత నిర్వహిస్తోంది.

శ్రీ చక్రపాణిగారు శరత్‌బాబుగారి అన్ని నవలలు అనువదించారా ? లేక కొన్నిమాత్రమేనా ?

కొన్నిమాత్రమే.

అరుణావారి రెండవచిత్రం "గుమస్తా" అంటున్నారు. వారి మొదటి తెలుగుచిత్రమేటి ?

అరుణావారి తొలిచిత్రం "రాజాంబాళ్". దీన్ని తెలుగులో తీయలేదు.

**రఘురామ్‌పాత్రో, నౌపడా**

ఆర్యా, చిత్తూరు నాగయ్యగారు తియ్యక తియ్యక నాయిల్లు తీయడానికి కారణం ? నేనేం తప్పుచేశానని ?

అయ్యా, తమరు చాలా పొరపడ్డారు. నాగయ్యగారు తీస్తున్నది మీ యిల్లుకాదు—నాయిల్లు.

**అప్పల్ల వెంకటేశ్వరశర్మ, యలమంచలి**

"పెళ్ళిచేసిచూడు"లో డ్రీమ్‌సీక్వెన్స్ ఎట్లా తీసేరో తెలియజేస్తారా ?

మామూలుగానేతీశారు. అందులో స్పెషల్‌ఎఫెక్ట్సుఏమీ లేవు.

సినిమాలలో నటించాలనే కుతూహలంగల యువకులకు "కినిమా" ఎంతవరకు సహాయంచెయ్యగలదు ?

ఉత్సాహం. వెనకసత్తా ఉన్నవారికి ఉత్సాహమూ, అదిలేని వారికి నిరుత్సాహమూ ఇవ్వగలదు.

**కర్లపూడి అనందం, సూళ్ళూరుపేట**

తెలుగు తమిళ చిత్రాలవారు హిందీ చిత్రాలనుంచి మ్యూజిక్ కాపీకొడతారెందుకండి ?

తెలుగులూ, తమిళలూ హిందీ మ్యూజిక్‌చూసి మూర్ఛపోతూండటంవల్ల అయివుంటుంది.

**కె. వి. కె., విశాఖపట్నం**

"పాతాళభైరవి"లో మాయామహల్ దూరంనుండి చూపించేరు. ఆ దృశ్యం పెయింటింగా? లేక చిన్నసెట్టా?

చిన్నసెట్టు (మినియేచర్)

తరచు వాహినీ, విజయ చిత్రాలలో ఏదో కొత్తవాద్యం వినబడుతూవుంటుంది. దానిపేరేమిటి?

హామండ్ ఆర్గన్, ఇటువంటివి మనదేశంలో రెండేవున్నాయి. అందుచేత తరచు చిత్రాలలో వినబడదు.

**అక్కిరాజు వెంకటజనార్దనరావు, హైదరాబాద్**

"మంత్రివర్గంలో కేవలం వినోదాన్ని సంతోషాన్ని కల్గించడానికి ఒక మంత్రి వుండాలి. దానికి గోప్‌ను నిర్ణయించాలి. అతను అంగీకరించనిపక్షంలో ఆ పనికి నేను సిద్ధంగాఉన్నాను," అని ఇటీవల ఓంప్రకాష్‌చేసిన సూచనతో మీరు ఏకీభవిస్తారా?

రాజాజీ మంత్రివర్గంలోకి సినిమానటుడు వచ్చినట్టయితే ఏం జరుగుతుందో ఓంప్రకాష్ ఎరగడు, పాపం. ఇటువంటి ఏర్పాటు మరే ప్రదేశ్‌లోనన్నా జరగనివ్వండి.

**మహేంద్రకర్ నారాయణరావు, ఆదోని**

శాంసన్‌కున్నూ, సూపర్‌మాన్‌కున్నూ కుస్తీపోటీ పెడితే ఎవరు విజయవంతులుకాగలుగుతారు?

కుస్తీపోటీ పెట్టించినవారు.

"చంద్రహారం" సెట్టుమీద రామారావు, పింగళి, కామేశ్వరరావుగార్లు, బార్ట్లీ, చక్రపాణి, ఇతరపరివారం.
ఎదురుగా కనిపించేది ఆర్క్‌లైట్ మద్రాసు స్టూడియోలలో మొదటిది

